214) లలిత

ప॥ భ్రమయక వుండేదే పరమార్థము । నెమకితే నన్నిటాను నీవే వుండుదువు ॥

చ॥ వసుధలో బురుషలవనితలరూపులు । వెస మాయయంత్రపువెరబొమ్మలు ।
ముసరి యొండొంటికి మోహించేమోహములు । అసురసురయ్యేయింద్రియా వేశములు ॥

చ॥ తగినతమలో చక్కదనాలు వయసులు । పగటురక్తమాంసాలపరిపూర్ణులు ।
జిగి నిందుకుగా బుట్టేచిత్తవికారములు । నిగుడుచు బయలువన్నినయట్టిపురుషులు ॥

చ॥ లలి మీరి యన్యోన్యవిలాసములు భోగములు । పలవని మొయిలులేనివానజల్లు ।
యెలమి శ్రీవేంకటేశ యివెల్లా నీదాసులకు । దెలిపి బ్రహ్మానందము తిరముగా నిత్తువు ॥